బర్డ్ ఫ్లూపై ప్రజలకు అవగాహన కల్పించాలి

రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో మోహన్‌సింగ్

ఖిలావరంగల్, ఫిబ్రవరి 15 : బర్డ్ ఫ్లూ వ్యాధిపై క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో, టీబీ నియంత్రాణాధికారి డాక్టర్ మోహన్‌సింగ్ అన్నారు. శనివారం చింతల్ పట్టణ పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీబీ నోటిఫికేషన్ అండ్ ట్రీట్మెంట్ కార్డులను పరిశీలించారు. వంద శాతం నేషనల్ హెల్త్ ప్రోగ్రాంను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దిలీప్‌కుమార్, ఫార్మాసిస్టు జ్యోష్న, అకౌంటెంట్ ప్రేమలత పాల్గొన్నారు.

ఆయుర్వేద దవాఖానలో మందుల కొరత తీర్చాలి

కాశీబుగ్గ, ఫిబ్రవరి 15 : వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో మందుల కొరత తీర్చాలని శనివారం దవాఖాన సూపరింటెండెంట్‌కు సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. మూడు నెలలుగా ఆసుపత్రిలో మందుల అందుబాటులో లేకపోవడంతో అవుట్ పెషెంట్స్, ఇన్ పెషెంట్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీంతో ఆసుపత్రికి ఓపీ చాలా వరకు తగ్గిందన్నారు. జనరేటర్ లేకపోవడం వల్ల విద్యుత్ అంతరాయం జరిగినప్పుడు వైద్య సేవలు, ఇతర పరీక్షలు పూర్తిగా నిలిచిపోతున్నాయని తెలిపారు. ఆయుష్ కమిషనర్‌తో పాటు అడిషనల్ డైరెక్టర్, కలెక్టర్, అభివృద్ధి కమిటీ దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదన్నారు. మందులు పంపిణీలో జాప్యం చేస్తే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి, గోపాలపురం కార్యదర్శి తెరాల యుగేందర్, పరికిపండ్ల వేణు, వెల్దండి సుమలత, జిల్లా ప్రతినిధి కొండేటి మల్లారెడ్డి పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, ఫిబ్రవరి15 : గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ అని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా శనివారం నర్సంపేట పట్టణంలో గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకల్లో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, ప్రముఖ వైద్యుడు ఉదయ్‌సింగ్ పాల్గొన్నారు. పలు గ్రామాల్లోనూ సేవాలాల్ జయంతి వేడుకలు జరిగాయి. దేవాలయ కమిటీ చైర్మన్ భూక్యా గోపాల్‌నాయక్, కమిటీ అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి అజ్మీర శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే

నెక్కొండ/ఖానాపురం : లంబాడీల హక్కుల సాధనకోసం సద్గురు సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కోరారు. మండలంలోని గొట్లకొండ తండా,అజ్మీరా మంగ్యానాయక్ తండాలో శనివారం సేవాలాల్ జయంతి నిర్వహించారు. ఖానాపురం మండలం కొత్తూరు తండాలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పోరిక జీవన్, బోడ చంద్రు, జాటోత్ వినోద్, రాజ్‌కుమార్, భాస్కర్, కిషన్, అశోక్,కిషన్‌లాల్, సదర్‌లాల్, బాలునాయక్ పాల్గొన్నారు.

మహనీయుడు సంత్ సేవాలాల్

గీసుగొండ, ఫిబ్రవరి 15: మండలంలోని దస్రుతండా, విశ్వనాథపురం గ్రామాల్లో శనివారం సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలను గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్ర పటం వద్ద (బోగ్‌బండార్) నైవేద్యం, దూపం సమర్పించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన కుల పెద్దలు వాగ్యానాయక్, స్వామి చౌహన్, తిరుపతి, రాజు, భిక్షపతి, శంకర్, రాందాస్, నాయకులు జుమ్మిలాల్, రాందాస్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, సురేందర్, తిరుపతి, సేవ్యులా, రాజు, సీతారామ్, రమేశ్, గోపి, కిషన్, వీరన్న, మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

వృక్షార్చనను విజయవంతం చేద్దాం

- కేసీఆర్ పుట్టిన సందర్భంగా ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటాలి
- నాటిన మొక్కలతో సెల్ఫీ తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే నరేందర్ పిలుపు

నల్లబెల్లి : వృక్షార్చన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నాయకులు

కరీమాబాద్, ఫిబ్రవరి 15 : ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ నెల 17న గ్రీన్ ఇండియా చాలెంజ్ పేరుతో జోగినపల్లి సంతోష్‌కుమార్ నిర్వహిస్తున్న వృక్షార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. శనివారం ఉర్సులోని శ్రీ నాగేశ్వరస్వామి ఆలయ సమీపంలో వృక్షార్చన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. పదేళ్ల కేసీఆర్ పాలన రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ 3 మొక్కలను నాటాలన్నారు. నాటిన మొక్కలతో సెల్ఫీ తీసుకోవాలన్నారు. ఆ సెల్ఫీలను 9000365000 నంబర్‌కు వాట్సాప్ చేయాలని చెప్పారు. వరంగల్ తూర్పులో కార్యక్రమాన్ని ఓ పండుగలా చేపట్టి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ జన్మదిన వేడుకలను ముందస్తుగా నిర్వహించిన నరేందర్ ఉర్సులో మొక్కలు నాటి సెల్ఫీ తీసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేశ్‌బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష వృక్షార్చనను పండుగలా నిర్వహించాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

లక్ష వృక్షార్చన కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి : లక్ష వృక్షార్చన కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. నల్లబెల్లి మండలం నందిగామలో ఆయన మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సాధకుడు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 17న గ్రీన్ ఇండియా చాలెంజ్ రూపకర్త, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష వృక్షార్చన కార్యక్రమం నిర్వహించనున్నందున నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. పర్యావరణం దెబ్బతిన్న తరుణంలో కేసీఆర్ బృహత్తర ప్రణాళికతో హరితహారానికి శ్రీకారం చుట్టి రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దారని కొనియాడారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు హరితహారంతో పల్లెలు, పట్టణాలన్నీ పచ్చదనంతో మెరిసిపోయేలా చేసిన వ్యక్తిగా కేసీఆర్ నిలిచారన్నారు. గత పదేళ్లలో హరితహారం ద్వారా 8.5 శాతం గ్రీనరీ పెంచామన్నారు. నియోజకవర్గంలో ముడు దఫాలుగా హరితమిత్ర అవార్డులను సాధించామని గుర్తుచేశారు. నాడు నాటిన మొక్కలను రక్షించడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. ఎక్కడ చూసినా పల్లెప్రకృతి వనాలు ఎండిపోయి ఉండడం బాధాకరమన్నారు. లక్షవృక్షార్చన కార్యక్రమంలో ప్రతి ఇంటికో మొక్క నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. అంతకుముందు నల్లబెల్లి మండలకేంద్రంలోని ఆయన నివాసంలో లక్ష వృక్షార్చన వాల్‌పోస్టర్‌ను పెద్ది ఆవిష్కరించారు. ఈ నెల 17న ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి సెల్ఫీ తీసుకొని 9000365000 నంబర్‌కు వాట్సాప్ చేయాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా మళ్లీ కేసీఆరే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఆయన ఆలోచన విధానాలే అన్నదాతలకు, అన్ని వర్గాల ప్రజలకు భద్రత, భరోసా అని భావిస్తున్నారని అలాంటి వ్యక్తికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మళ్లీ ప్రజలకు సేవలందించేలా చూడాలని ఆయన పెద్ది వేడుకొన్నారు. కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, నాయకులు సుంకరి సంతోష్‌రెడ్డి, జమల్ హరితసేన డివిజన్ కో ఆర్డినేటర్ సుధిరం వినయ్‌భాస్కర్, బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, బోడ మురళినాయక్, లావుడ్య తిరుపతి, గండు శ్రీదర్, బాలకృష్ణ, రుధీర్, రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, నాయకులు అడ్డ రాజు, గుగులోత్ సారయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

దుగ్గొండి, ఫిబ్రవరి,15: మండలంలోని గుడ్డేల్లులపల్లికి చెందిన మంద రాజయ్య (57) ఈ నెల 12వ తేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో బాధితుడిని వరంగల్‌లోని ప్రైవేటు దవాఖానలో చేర్చగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు మంద కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఇదిలా ఉండగా మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, నాయకులు పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

నర్సంపేట, ఫిబ్రవరి15: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన నర్సంపేట పట్టణ శివారులో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. చెన్నారావుపేట మండలానికి చెందిన కేశపాక వంశీ ద్విచక్రవాహనంపై చెన్నారావుపేట నుంచి కొత్తగూడకు వెళ్తుండగా మార్గమధ్యలో బైక్ అదుపుతప్పి పడిపోవడంతో వంశీకి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 15: రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల ఐక్యవేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు సుద్దాల ఆనందం కోరారు. శనివారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందం మాట్లాడుతూ మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలో సీఆర్పీలుగా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారని తెలిపారు. వీరి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి సునీత, సమగ్ర శిక్ష ఉద్యోగులు జ్యోతి, శ్రీమాత, రవి, విజయ్ పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు

లక్ష్మిని సత్కరిస్తున్న ఉద్యోగులు

కరీమాబాద్, ఫిబ్రవరి 15: వరంగల్ జిల్లా రవాణాశాఖ అధికారిగా సేవలను అందించిన గంధం లక్ష్మికి కార్యాలయ ఉద్యోగులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. శనివారం రంగశాయిపేటలోని రవాణాశాఖ కార్యాలయానికి వచ్చిన ఆమెను పలువురు ఉద్యోగులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. జిల్లా రవాణాశాఖ ఉద్యోగులు, హోంగార్డులు, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

తొమ్మిది కిలోల ఎండుగంజాయి సీజ్

ఖానాపురం, ఫిబ్రవరి 15: అక్రమంగా తరలిస్తున్న తొమ్మిది కిలోల ఎండు గంజాయిని సీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు దుగ్గొండి సీఐ సాయి రమణ శనివారం పోలీస్‌స్టేషన్‌లో తెలిపారు. ఎస్సై రఘుపతి శుక్రవారం సిబ్బంది వీరస్వామి, సంతోష్, చందర్‌తో కలిసి ఖానాపురం శివారులో వాహనాల తనిఖీ చేపట్టారు. ముగ్గురు వ్యక్తులు ఓ వాహనంలో వెళ్తూ ఎఫ్‌సీఐ గోదాముల వద్ద పోలీసులను చూసి పారిపోతుండగా ఎస్సై, సిబ్బందితో కలిసి పట్టుకుని, వారి వద్ద నున్న బ్యాగులను తనిఖీ చేయగా రూ.2,20,250 విలువైన తొమ్మిది కిలోల ఎండు గంజాయి లభించింది. వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి వివరాలను సేకరించగా హైదరాబాద్ అత్తాపూర్‌కు చెందిన ఎండీ అన్వద్, జిన్నారం పోచమ్మ బస్తీకి మోహిత్‌కుమార్, అమిత్‌కుమార్‌గా గుర్తించారు. వీరు ఒడిశా రాష్ట్రంలోని బరంపురం నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో ఎక్కువరేటుకు విక్రయించి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారని, వాహనాలు తనిఖీలో పోలీసులకు పట్టుబడ్డారని సీఐ తెలిపారు. వీరి వద్ద గంజాయితోపాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన వెల్లడించారు. వీరిని పట్టుకున్న ఎస్సై రఘుపతిని పోలీస్ సిబ్బందిని అభినందించారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కరీమాబాద్, ఫిబ్రవరి 15: సఖి సెంటర్ సేవలు, మహిళలు హక్కులు, చట్టాలపై శనివారం 39వ డివిజన్ ఏకశిలానగర్‌లో మహిళ సంఘాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేస్ వర్కర్లు తిరుమల, స్వప్న మాట్లాడుతూ మహిళలు సమాజంలో జరుగుతున్న సంఘటనలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళా రక్షణ కోసమే ప్రభుత్వాలు సఖి సెంటర్‌లను నిర్వహిస్తున్నాయన్నారు. మహిళా సంఘాల సభ్యులు, సఖి సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

10 జీపీఏకు తల్లిండ్రుల కృషి అవసరం

గిర్మాజీపేట, ఫిబ్రవరి 15: పదోతరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడమే కాకుండా వారు 10 జీపీఏ సాధించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని ఎంఈవో గంప అశోక్‌కుమార్ తెలిపారు. శనివారం మట్టెవాడ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్–టీచర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వార్షిక పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున ప్రతీ నిమిషం కీలకమని, తల్లిదండ్రులు విద్యార్థుల చదువుపై శ్రద్ధ వహించి మంచి పోషకాహారం అందించాలని సూచించారు. జిల్లా సెక్టోరియల్ అధికారి విజయ్‌కుమార్, ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాసరావు, టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎంపీడీవో

భోజనాన్ని పరిశీలిస్తున్న సునీల్‌రాజ్‌కుమార్

ఖానాపురం, ఫిబ్రవరి 15: విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీడీవో సునీల్‌రాజ్ కుమార్ అన్నారు. శనివారం ఖానాపురం, బుధరావుపేట జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు ఎదగాలని ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివిస్తారన్నారు. కానీ కొందరు విద్యార్థులు చెడు అలవాట్లకు భవిష్యత్‌ను అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు. భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగేలా విద్యార్థులు కృషి చేయాలని కోరారు. అనంతరం బుధరావుపేట జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో సునీల్‌రాజ్‌కుమార్ పాటించి మెనూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఆరీఫ్ హుస్సేన్, యాకయ్య, సారయ్య, సారంగపాణి, మదర్ హుస్సేన్ పాల్గొన్నారు.

చిన్నతరహా పరిశ్రమలకు నోటీసులివ్వడం సరికాదు

కాశీబుగ్గ, ఫిబ్రవరి 15 : ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ ఆధారిత సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమల్లో బోర్‌వెల్స్‌కు ఫెనాల్టీలు కట్టి క్రమబద్ధీకరించుకొని నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని అధికారులు నోటీసులు జారీ చేయడం సరికాదని చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్‌కు లేఖలు రాసినట్లు తెలిపారు. కలెక్టర్, కేంద్ర ప్రభుత్వం జలశక్తి మంత్రిత్వశాఖ జారీ చేసిన గెటిట్ నోటిఫికేషన్ ప్రకారం రోజుకు పదివేల లీటర్ల వరకు నీటిని వినియోగించుకుంటున్న పరిశ్రమలను క్రమబద్ధీకరణ నుంచి మినహాయించినట్లు చెప్పారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రోజుకు పదివేల లీటర్ల నీటి కంటే ఎక్కువ వినియోగించడం లేదని, క్రమబద్ధీకరణ లేకుండా వెసులుబాటు కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. చిన్న పరిశ్రమలు మరింత దిగజారి మూసివేత దిశగా పయనిస్తాయని దాని వల్ల జిల్లాలో ఉపాధి మార్గాలు కరువై యువత అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.

టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలు, హాజరుకానున్న 9,237 మంది విద్యార్థులు
- కలెక్టర్ డాక్టర్ సత్య శారద వెల్లడి

పోచమ్మమైదాన్ : విద్యార్థినికి పరీక్ష ప్యాడ్స్ అందజేస్తున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, ఫిబ్రవరి 15 : పదో తరగతి పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 49 పరీక్ష కేంద్రాల్లో 9,237 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. ఇందులో 5,107 మంది రెగ్యులర్ కాగా, 4,130 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారిని నియమించామన్నారు. 550మంది ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించి 17 రూట్లను ఏర్పాటు చేసి అధికారులను నియమించినట్లు చెప్పారు. స్ట్రాంగ్‌రూం, పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ సెక్షన్ విధించి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్య పనులు చేయాలని బల్దియా అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎన్పీడీసీఎల్ అధికారులకు సూచించారు. జబాబు పత్రాలను నిర్దేశించిన స్పాట్ వాల్యువేషన్ సెంటర్‌కు చేర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం విద్యాశాఖ అధికారులు, హెచ్‌ఎంలు, వసతి గృహాల వార్డన్లతో మండలాల వారీ గా సమీక్షించారు. ప్రతి కేటగిరి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎఫ్‌ఏ పరీక్షల్లో సీ, డీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, డీఈవో జ్ఞానేశ్వర్, డీఎంహెచ్‌వో సాంబశివరావు, ఇన్‌చార్జి డీటీవో శోభన్‌బాబు, ఆర్టీసీ డీఎం మోహన్, బల్దియా అదనపు కమిషనర్ జోనా, సీఐ రాజు పాల్గొన్నారు.

పాఠశాలలకు దిక్సూచీగా పేరెంట్-టీచర్స్ సమావేశం

పోచమ్మమైదాన్ : పాఠశాలల సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు దిక్సూచీగా నిలుస్తున్నాయని కలెక్టర్ సత్యశారద అన్నారు. ఎల్‌బీ నగర్‌లోని ప్రభుత్వ చార్‌బౌళి ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన పేరెంట్స్–టీచర్స్ సమావేశానికి కలెక్టర్ హాజరై విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో విద్యార్థితో మాట్లాడుతూ వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. టెన్త్‌లో 10/10 ర్యాంకులు సాధిస్తే పిల్లందరికీ లంచ్ గానీ, డిన్నర్ గాని ఏర్పాటు చేసి, తానూ కలిసి భోజనం చేస్తానని చెప్పారు. ప్రభుత్వ మసూం అలీ ఉన్నత పాఠశాల ప్రైవేట్ దీటుగా పనిచేస్తుందని కలెక్టర్ ప్రశంసించారు. ఇక్కడ ఉన్న సదుపాయాలు, విద్యా బోధన, పిల్లలు మాట్లాడే తీరు బాగుందని కితాబును ఇచ్చారు. కార్యక్రమంలో వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్, హెడ్‌మాస్టర్ బీవీఎన్ స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు.

ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్

కాశీబుగ్గ, ఫిబ్రవరి 15 : వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గోదముల్లో భద్రపరిచిన ఈవీఎం స్ట్రాంగ్‌రూంలను అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టర్ సత్యశారధ శనివారం పరిశీలించారు. ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా గోదాంలను కలెక్టర్ తనిఖీలు చేసి, స్ట్రాంగ్‌రూంకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు సీసీ కెమెరాల నిరంతరం పర్యవేక్షణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

రాయపర్తి, ఫిబ్రవరి 15 : విద్యార్థులంతా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి జ్ఞానేశ్వర్, డీఆర్‌డీవో కౌం సల్యాదేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో డీఆర్‌డీవో కౌంసల్యాదేవి, కొండూరులోని పాఠశాలలో జరిగిన సదస్సులో డీఈవో జ్ఞానేశ్వర్ మాట్లాడారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమాల్లో డీసీఈబీ కార్యదర్శి గారె కృష్ణమూర్తి, గురుకుల ప్రిన్సిపాల్ సముద్రాల సరిత, కొండూరు హెచ్‌ఎం కొణతం పద్మలత, జిల్లా సీనియర్ సిటిజెన్స్ ఫోరం అసోసియేషన్ ప్రతినిధులు మల్లారెడ్డి, రావుల భాస్కర్‌రావు, ఆకుల నరేందర్‌రావు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న డీఎంహెచ్‌వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు

లింగనిర్ధారణ పరీక్ష చేస్తే కఠిన చర్యలు

డీఎంహెచ్‌వో సాంబశివరావు

వరంగల్ చౌరస్తా, ఫిబ్రవరి 15: చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే డయాగ్నస్టిక్స్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు డీఎంహెచ్‌వో సాంబశివరావు అన్నారు. శనివారం జిల్లా కార్యాలయంలో పీసీపీ, ఎన్‌డీటీలతో నిర్వహించిన జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా, అందుకు ప్రోత్సహించినా శిక్ష తప్పదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన సెంటర్లను సీజ్ చేయడంతో పాటుగా కేసులు నమోదు చేయనున్నట్లు చెప్పారు. నిబంధనల ప్రకారం ప్రతి నెలా 5వ తేదీ లోపు ఫామ్ ఎఫ్ నివేదికను సమర్పించాలన్నారు. సెంటర్‌లో పనిచేస్తున్న రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులు మారితే జిల్లా కార్యాలయానికి సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాష్, వైద్యులు మోహన్‌సింగ్, అర్చన, మండల పరశురాములు, జ్ఞానసుందరి, నాగరాజు పాల్గొన్నారు. అలాగే డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ అప్పయ్య పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

విద్యుత్ సమస్యలపై అధికారులకు వినతి

వినతిపత్రం ఇస్తున్న వినియోగదారులు

నర్సంపేట, ఫిబ్రవరి15: పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. వల్లబ్‌నగర్ 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించగా వివిధ మండలాల వినియోగదారులు సద్వినియోగం చేసుకున్నారు. నర్సంపేట టౌన్, దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లోని వినియోగదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. వివిధ గ్రామాల రైతుల ట్రాన్స్‌ఫార్మర్లు, ఏజీఎల్ కనెక్షన్లు, లూజు వైర్ల సమస్యలను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ వేణుగోపాలచారి, మెంబర్ ఫైనాన్స్ చరణ్‌దాస్, రామారావు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నూతన కమిటీని ప్రకటిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ

కాశీబుగ్గ, ఫిబ్రవరి 15 : ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈసంపల్లి సంజీవ డిమాండ్ చేశా రు. శనివారం అధికార ప్రతినిధి బొచ్చు రాజు ఆధ్వర్యంలో 3వ డివిజన్ కొత్తపేట ఆటో డ్రైవర్ల యూనియన్ సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆటో డ్రైవర్ల పరిస్థితి దీనంగా మారిందన్నారు. ఉచిత బస్సు తో పూర్తిగా ఉపాధి కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. అనంతరం నూతన కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దంపెటి విజయ్‌కుమార్, అడ్డా అధ్యక్షుడిగా ఎండీ రషీద్‌పాషా, ఉపాధ్యక్షుడిగా సిలువేరు సందీప్, ప్రధాన కార్యదర్శిగా పిట్టల రాజు, సహాయ కార్యదర్శిగా కొలిపాక నాగరాజు, కోశాధికారిగా ఇసంపెల్లి ప్రశాంత్, ముఖ్య సలహాదారులుగా ఇసంపెల్లి సంజీవ, బొచ్చు రాజు, కే కుమారస్వామి, ఎడ్ల చిరంజీవి, చిలువేరు అశోక్‌ను ఎన్నుకున్నారు.

సమస్యలను పరిష్కరించాలి

దుగ్గొండి: ఆటో డ్రైవర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని 'తాడు' మండల అధ్యక్షుడు బూర రామకృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆటో డ్రైవర్ల జేఏసీ పిలుపు మేరకు గిర్నిబావి సెంటర్ ఆటో డ్రైవర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని ఆందోళన నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 6 లక్షల 50 వేల మందికి పైగా ఆటోలు నడుపుతున్నారని తెలిపారు. మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో తమకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో నాయకులు పోగాకు దేవేందర్, సాంబమూర్తి, సాగర్‌కుమార్, శివరాజు, సురేశ్, రహీం, తిరుపతి, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణ మహిళల ఆర్థిక ప్రగతికి మూలం

మహిళలకు మగ్గాలు అందిస్తున్న సిస్టర్ సహాయ, నిర్వాహకులు

నర్సంపేట, ఫిబ్రవరి15: నైపుణ్య శిక్షణ మహిళల ఆర్థిక ప్రగతికి మూలమని ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అన్నారు. శనివారం ఆసంస్థ సహకారంతో పట్టణంలోని మాతృభూమి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 60 మంది మహిళలకు సంస్థ నిర్వాహకులు శిక్షణ ఇచ్చారు. సహాయ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, మహిళా సాధికారత సాధించడానికి మహిళలకు విద్యా, ఉద్యోగ మార్గాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో మాతృభూమి చారిట్రబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ మోహన్‌రావు, వైస్ ప్రెసిడెంట్ వినోద, సంస్థ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, స్వయం కృషి, ప్రతిభా స్వచ్ఛంద సంస్థల అధ్యక్షుడు బెజ్జెంకి ప్రభాకర్, గిరిగాని సుదర్శన్‌గౌడ్, మేనేజర్ అజయ్‌కుమార్, శిక్షకులు లక్ష్మీ, షరీఫా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

HOUSE FOR SALE

★ ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime Schoolకు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666/8309035091
NTW-27793

వృద్ధాశ్రమము
★హన్మకొండ వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9949189357, 7287998022
NTW-332460

HOUSE FOR SALE
★45 చ.గ.ల G+2 ఫర్నీషింగ్‌తో క్లియర్ టైటిల్ గలది. మెయిన్ రోడ్‌కు దగ్గరలో, రెనాల్డ్ స్కూల్ ఎదురుగా, ఎయిర్‌పోర్ట్ రోడ్, శంభునిపేట్, వరంగల్. సెల్: 9391565095/W: +18474431516.
NTW-6554

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్
★రామన్నపేటలో 70 గజాలు, 50 గ. G+1, 400 గజాలు, 72 గజాలు, 170 గజాలు G+2, 204 గజాలు G+2, 204 G+1, 66 G+2, 120 గజాలు చమన్ మావద్ద కలవు. సంప్ర: సెల్: 8096104080, 9292104080
NTW-326585

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565